క్లుప్తంగా

ఆర్థికసాయం అందజేత

దుగ్గొండి: మండలంలోని చలపర్తి గ్రామానికి చెందిన ముదరకోల కుమారస్వామికి నాలుగు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడికి ఆర్థిక సమస్యలు ఉండటంతో రాష్ట్ర సంఘం నాయకుడు గుడ్ల తిరుపతి, జిల్లా అధ్యక్షుడు ముదరకోల కృష్ణలు రూ.9వేల ఆర్థికసాయం శనివారం అందజేశారు. పరామర్శించిన వారిలో పూసల సంఘం జిల్లా, మండల బాధ్యులు పాల్గొన్నారు.

పరామర్శ

నర్సంపేట : పట్టణానికి చెందిన ప్రముఖ సీడ్స్ అండ్ ఫర్టిలైజర్ వ్యాపారస్తుడు బండారు రాంబాబు శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి రవీందర్ రావు రాంబాబు మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. ఆయన వెంట సాంబరెడ్డి, అమరేందర్, రాజ, రత్నాకర్, ప్రభాకర్, కమలాకర్, రాజ, సదానందం, మధుసూదన్‌రావు, రవి, రాజు, పాల్గొన్నారు.

కళాశాల ఆకస్మిక తనిఖీ

నెక్కొండ: మండల కేంద్రంలోని శ్రీ వికాస్ ఒకేషనల్ జూనియర్ కళాశాలను డీఐఈఓ శ్రీధర్ సుమన్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. లెక్చరర్లు, విద్యార్థుల హాజరు రికార్డులను పరిశీలించారు. విద్యార్థులతో చర్చిస్తూ విద్యా బోధన స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ అంజన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆ యన మాట్లాడుతూ కళాశాలలో అడ్మిషన్లు పెంచాలని,విద్యార్థుల హాజరుశాతం పెంచేలా అధ్యాపకులు కృషి చేయాలని సూచించారు. ప్రిన్సిపాల్ ఆనందరావు, మధుకర్ పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ

రాయపర్తి: మండలంలోని పెర్కవేడు గ్రామంలో శనివారం బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు అర్చనపల్లి రంజిత్‌రావు 50 మంది నిరుపేద వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్నాల తార శ్రీరాజబాబు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు జాజునాయక్, సమ్మయ్య, సుధాకర్, యాదగిరి, ఎండీ అంజద్‌పాషా, రాజు, అశోక్, ఎండీ రఫీ, సాయిలు, సోమయ్య పాల్గొన్నారు.

సమస్యలుంటే ఫిర్యాదు చేయాలి

నల్లబెల్లి: ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు సమస్యలు ఉంటే ఫిర్యాదు చేయాలని మండల ప్రత్యేకాధికారి గోవిందరాజన్ అన్నారు. మండలంలోని మూడుచెక్కలపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెను తహసీల్దార్ కృష్ణతో కలిసి ఆయన ప్రారంభించారు. ఫిర్యాదులను సీల్ కవర్‌లో వేసి కలెక్టర్ సత్యశారద దేవికి పంపిస్తామని తెలిపారు. వారి వెంట హెచ్ఎం శ్రీనివాస్, వార్డెన్ వీరమ్మ, పీడీ దేవ్‌లాల్ ఉన్నారు.

వృద్ధురాలి ఆత్మహత్య

రాయపర్తి: మద్యానికి బానిసై ఓ వృద్ధురాలు ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని బాల్‌నాయక్‌తండాలో శనివారం చోటు చేసుకుంది. హెడ్‌కానిస్టేబుల్ సింగారపు ఎల్లయ్య కథనం ప్రకారం.. తండాకు చెందిన బానోతు హమ్మి(75) కొంతకాలంగా తాగుడుకు బానిసైంది. ఈ క్రమంలో హమ్మి భర్త చంద్రు ఈనెల 13న మండలించి బావి పనులకు వెళ్లాడు. ఎవరూ లేని సమయంలో ఇంట్లో చీరెతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి కుమారుడు బానోతు లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ ఎల్లయ్య తెలిపారు.

ఆర్మీ జవాన్‌కు ఘన నివాళి



ఖానాపురం: ఛత్తీస్‌గఢ్‌లో అనారోగ్యంతో మృతి చెందిన ఆర్మీ జవాన్ గుగులోత్ రమేశ్(38) అంత్యక్రియలు మండలంలోని కోమటిపల్లి తండాలో నిర్వహించారు. మృతదేహాన్ని సైనిక అధికారులు ప్రత్యేక వాహనంలో తీసుకొచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు. శనివారం ఉదయం ఆర్మీ ఉద్యోగులు ఆయన మృతదేహంపై జాతీయ పతాకాన్ని కప్పి నివాళులర్పించారు. తర్వాత ఊరేగింపుగా తీసుకెళ్లి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు చేశారు. కాగా, బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించారు. మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సన్నూరులో పోలీసు కళాజాతా

రాయపర్తి: మండలంలోని సన్నూరు గ్రామంలో శని వారం రాత్రి పోలీసు కళా జాతా కార్యక్రమాన్ని నిర్వహించారు. హెడ్‌కానిస్టేబుల్ సింగారపు ఎల్లయ్య మాట్లాడుతూ సీపీ ఆదేశాల మేరకు గ్రామంలో పోలీస్ కళాజాతా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాజాతా బృందంచే బాల్యవివాహాలు, మత్తుపానీయాల వల్ల కలిగే అనర్థాలు, యువత సన్మార్గంలో నడిచేవిధంగా అవగాహన కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పోలీస్‌కళాజాతా బృందం, గ్రామస్తులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారుల జీవన పోరాటం

- తెల్లవారుజాము నుంచి పొద్దుపోయే వరకు..
- కుటుంబ జీవనం కోసం తలమునకలు
- అడ్డాలు, షెల్టర్లు లేక రోడ్ల పక్కన చిరు వ్యాపారాలు
- అధికారుల ఒత్తిళ్లతో తప్పని తిప్పలు




వరంగల్ ఫోర్ట్‌రోడ్డుపై చిరు వ్యాపారుల పండ్లు, కూరగాయల దుకాణాలు

ఖిలా వరంగల్: వరంగల్ మహానగరంలో చిరు వ్యాపారాలను నమ్ముకుని వేలాది మంది చిరు వ్యాపారులు జీవనం సాగిస్తున్నారు. తెల్లవారుజాము నుంచి పొద్దుపోయే వరకు ఏదోఒక వ్యాపారం చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. వారికి సరైన అడ్డాలు లేక రోడ్ల పక్కన వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాయి. ఈక్రమంలో పోలీసులు, వ్యాపారుల నుంచి ఒత్తిళ్లు ఎదురవుతున్నాయి. వానకు, ఎండకు, చలిని తట్టుకుని రెక్కలు ముక్కలు చేసుకుంటే మిగిలేది అంతంత మాత్రమేనని చిరువ్యాపారులు చెబుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు తమను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

కుటుంబ పోషణకు పొద్దస్తమానం కష్టం

రోడ్ల పక్కన, వీధుల్లో, తోపుడు బండ్లలో కూరగాయలు, పండ్లు, శీతల పానీయాలు, అల్పాహారం, గృహోకరణ వస్తువులు, పూలను చిరు వ్యాపారులు విక్రయిస్తూ బతుకీడుస్తున్నారు. వరంగల్ గ్రామీణ ప్రాంతాలకు చెందిన అనేకమంది పేదలు చిరు వ్యాపారం కోసం ఎక్కువగా నగరానికి వస్తున్నారు. ఏదోఒక పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. వారిలో కొంతమంది పండ్లు, కూరగాయాలు, ఇతర చిరు వ్యాపారాలు చేస్తుంటారు. వారంతా సంఘటిత కార్మికులే అయినా కార్మిక చట్టంలో మాత్రం వారి బతుకుకు భద్రత లేదు. రోజంతా కష్టపడినా కూలి గిట్టుబాటు కావడం లేదంటూ చిరు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూరగాయాలు, పండ్ల వ్యాపారులు ఉదయం 7గంటలలోపు నగరానికి వచ్చి విక్రయిస్తున్నారు. సాయంత్రం వ్యాపారాలను ముగించుకుని రాత్రి 9గంటల లోపు ఇంటికి చేరుకుంటారు. అంత కష్టపడినా రూ.500 కూడా రావడం లేదని వారు వాపోతున్నారు. రోడ్లపై వ్యాపారాలు కొనసాగిస్తుండడంతో ట్రాఫిక్ పోలీసులు, అధికారులు తమపై దాడులు చేస్తున్నారని చెబుతున్నారు. వారి బెదిరింపులు, మామూళ్ల బెడద ఉన్నా రాజీపడుతూ వీధి వ్యాపారంతో జీవనం సాగిస్తూ బతుకుబండిని లాగుతున్నామని వారు అంటున్నారు.

చిరు వ్యాపారులను ఆదుకోవాలి

వీధి వ్యాపారులు ఎండనకా వాననకా చలిలోనూ వ్యాపారాలు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. కార్మిక చట్టాలు ఎన్ని ఉన్నా చిరువ్యాపారుల జీవన పరిస్థితిపై పాలకులకు పట్టింపు లేదు. ఆదుకోవాలని ప్రభుత్వాలకు వినతిపత్రాలు అందజేసినా ఫలితం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి చిరు వ్యాపారులకు ప్రత్యేక గుర్తింపుతోపాటు ఆర్థిక సాయం అందజేయాలి.

- గజ్జెల లింగమూర్తి, చిరువ్యాపారుల సంఘం జిల్లా అధ్యక్షుడు

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట : ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం నియోజకవర్గానికి చెందిన 272 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చె క్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ఎన్నో పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ ఉమారాణి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, కౌన్సిలర్లు వేముల సాంబయ్యగౌడ్, తహసీల్దార్‌లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

- పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి



ఉప్పలమ్మను పరామర్శిస్తున్న ఝాన్సీరెడ్డి

రాయపర్తి: పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రజలకు అండగా ఉంటూ సేవలందిస్తామని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మైలారంలో కాంగ్రెస్ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు చిర్ర మల్లయ్య సతీమణి డీసీసీబీ డైరెక్టర్ ఉప్పలమ్మ అనారోగ్యంతో బాధపడుతుండగా ఆమెను పరామర్శించింది. ఈ సందర్భంగా ఆమె యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాంగ్రెస్ యువజన నాయకుడు బొమ్మినేని గౌతమ్‌రెడ్డి తాత సత్తిరెడ్డి ఇటీవల మృతిచెందగా అతని కుటుంబ సభ్యులను ఝాన్సీరెడ్డి పరామర్శించారు. ఆమె వెంట తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యానాయక్, మండలపార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు ఐరెడ్డి ఎల్లారెడ్డి, మండల, గ్రామ నాయకులు ఉన్నారు.

కార్మికుల హక్కులు కాలరాస్తున్న కేంద్రం

- ఏఐసీటీయూ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నర్ర ప్రతాప్



సమావేశంలో మాట్లాడుతున్న ప్రతాప్

నర్సంపేట: కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తోందని ఏఐసీటీయూ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నర్ర ప్రతాప్ అన్నారు. ఈ మేరకు నర్సంపేట పట్టణంలోని ఓంకార్ భవన్‌లో శనివారం జిల్లా అధ్యక్షుడు మహ్మద్ మాషుక్ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నో పోరాటాలు, త్యాగాలతో సాధించుకున్న కార్మిక హక్కులను కేంద్రం కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చిందని ఆరోపించారు. పాలకుల విధానాలను ఎండగట్టడానికి ఈనెల 16న అన్ని జిల్లా కేంద్రాల్లో ధర్నాలు చేయనున్నట్లు వెల్లడించారు. ఏఐసీటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు జగదీశ్వర్, జిల్లా నాయకులు మహ్మద్ రాజాసాహెబ్, మాలి ప్రభాకర్, అప్పనపురి నర్సయ్య, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆలయానికి సీసీ కెమెరాల ఏర్పాటు



రాయపర్తి: మండలంలోని సన్నూరు వెంకటేశ్వరపల్లిలోని పురాతన వేంకటేశ్వరస్వామి ఆలయంలో చుట్టూ ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ఏర్పాటు చేసేందుకు గ్రామస్తులతో కలిసి ఫౌండేషన్ ప్రతినిధి, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ నాయక్ రాథోడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొద్ది రోజుల క్రితం ఆలయానికి సమీపంలో గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపినట్లు గ్రామస్తులు ఫౌండేషన్ ఛైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించినట్లు ఆయన తెలిపారు. పురాతన ఆలయానికి రక్షణ కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. దీంతో గ్రామస్తులు శ్రీనివాస్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు యూసుఫ్, గజవెల్లి ప్రసాద్, రవి, గ్రామస్తులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

గంజాయి మత్తులో యువకుడి హల్‌చల్

- నెక్కొండ రైల్వేస్టేషన్‌లో టికెట్ల బండిల్ అపహరణ
- పట్టుకొని తాళ్లతో బంధించిన ప్రయాణికులు



ప్రయాణికులు బంధించిన ఒడిశా యువకుడు

నెక్కొండ: గంజాయి మత్తులో ఓ యువకుడు హల్‌చల్ చేస్తూ ప్రయాణికులను భయాభ్రాంతులకు గురిచేశారు. ఈ ఘటన స్థానిక రైల్వేస్టేషన్‌లో శనివారం జరిగింది. ప్రయాణికులు, బుకింగ్ క్లర్క్ నిర్మలాదేవి తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశాకు చెందిన 25 ఏళ్ల యువకుడు గంజాయి మత్తులో ప్రయాణికులతో అసభ్యకరంగా ప్రవర్తించాడు. అడ్డు వచ్చిన వారిని దూషించాడు. రైల్వే టికెట్‌కౌంటర్‌లోని టికెట్ బండిల్‌ను ఎత్తుకొని పారిపోతుండగా ప్రయాణికులు వెంబడించారు. రాళ్లతో దాడి చేస్తూ పారిపోయేందుకు ప్రయత్నించాడు. పారిపోతున్న యువకుడిని ప్రయాణికులు పట్టుకొని తాళ్లతో కట్టేసి పోలీసులకు సమాచారాన్ని అందించారు. ఘటనా స్థలానికి ఎస్సై మహేందర్ చేరుకుని యువకుడిని అదుపులోకి తీసుకున్నాడు.

సివిల్ సప్లయ్ గోదాము తరలించొద్దు

- బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు



సివిల్ సప్లయ్ డీఎం సంధ్యారాణికి వినతిపత్రం అందజేస్తున్న కార్మిక సంఘాల నాయకులు

నర్సంపేట: నర్సంపేట వ్యవసాయ మార్కెట్‌లో ఉన్న సివిల్ సప్లయ్ గోదామును తరలించొద్దని బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కొల్లూరి లక్ష్మీనారాయణ, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు గుంపెల్లి మునీశ్వర్ కోరారు. ఈ మేరకు వారు శనివారం సివిల్ సప్లయీ డీఎం సంధ్యారాణికి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. సివిల్ సప్లయ్ గోదాము మార్కెట్ యార్డులో సుమారు 300మంది కార్మికులు జీవనోపాధి పొందుతున్నారని తెలి పారు. గోదాం తరలించడంతో వారి కుటుంబాలు రోడ్డున పడాల్సిన పరిస్థితి వస్తుందని, అలాంటి ని ర్ణయాలు వెనక్కి తీసుకోకుంటే కార్మికుల ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. హ మాలీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వడిచర్ల శ్రీని వాస్, నాయకులు గాండ్ల రాములు, ఎడ్ల నాగులు, యారా చంద్రమౌళి, రమేశ్, ఎలేందర్ పాల్గొన్నారు.

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

నర్సంపేట: గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ జిల్లా కోఆర్డినేటర్ నల్లబెల్లి రాజు అన్నారు. ఈ మేరకు నర్సంపేట ప్రాజెక్టు పరిధిలోని నర్సంపేట-4 అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం ఏఎల్ఎంఎస్‌సీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరటి తోటల్లో సీజనల్‌గా దొరికే పండ్లు, కూరగాయలు, ఆకు కూరలు క్రమం తప్పకుండా తినాలని తెలిపారు. అంగన్‌వాడీ టీచర్ నల్ల భారతి మాట్లాడుతూ ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీల సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉష, ఏఎల్ఎంఎస్‌సీ సభ్యులు అడ్డగట్ల భాగ్య, మౌనిక, ఆశ కార్యకర్త రమ, అంగన్‌వాడీ ఆయా సునీత, గర్భిణులు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట

- నర్సంపేట ఎమ్మెల్యే మాధవరెడ్డి



నర్సంపేట : విద్యార్థినికి భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



సంగెం : బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

నర్సంపేట: కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఈ మేరకు నర్సంపేట పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను శనివారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పరిశీలించారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేసి వారి తల్లిదండ్రులతో చర్చాగోష్ఠి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం కోసం ప్రభుత్వం మెస్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు 40 శాతం పెంచిందని తెలిపారు. అనంతరం విద్యార్థినుల నృత్యప్రదర్శనను తిలకించి అభినందించారు. ప్రిన్సిపాల్ మంగ, స్పెషల్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, కౌన్సిలర్లు బత్తిని రాజేందర్, శీలం రాంబాబు, పీఏసీఎస్ చైర్మన్ బొబ్బల రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : రేవూరి

సంగెం: కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. సంగెం మండలం బీకోజీనాయక్ తండా గ్రామానికి చెందిన 70 మంది బీఆర్ఎస్ నాయకులు శనివారం హనుమకొండలోని ఆయన నివాసంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరుతున్నారని తెలిపారు. పార్టీ మండల అధ్యక్షుడు చొల్లేటి మాధవరెడ్డి, పరకాల అధికార ప్రతినిధి జనగామ రమేశ్, నాయకులు నర్సింహనాయక్ పాల్గొన్నారు.

పచ్చదనాన్ని పరిరక్షించుకోవాలి

నర్సంపేట రూరల్: విద్యార్థులు క్రమశిక్షణ పాటించాలని, పచ్చదనాన్ని పరిరక్షించుకోవడం మన కర్తవ్యం అని బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్ అన్నారు. మండలంలోని లక్నెపల్లి శివారులోని బాలాజీ టెక్నో స్కూల్‌లో శనివారం జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం ని ర్వహించారు. ఎన్‌సీసీ పదో బెటా లియన్ ఆదేశాల మేరకు సోషల్ సర్వీస్ అండ్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఆక్టివిటీస్‌లో భాగంగా ఎన్‌సీసీ విద్యార్థులు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మనిషి జీవన వి ధానం కొనసాగాలన్నా, పరిశ్రమలు, ప్రభుత్వ సంస్థలు ఏమి పని చేయాలన్నా ఇంధన వనరుల అవసరం ఎంతైనా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ థర్డ్ ఆఫీసర్ ఎం డీ.రియాజుద్దీన్, భవానిచంద్ పాల్గొన్నారు.

విద్యావ్యవస్థ బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం



సంగెం : ఎస్టీ హాస్టల్‌లో వంటను పరిశీలిస్తున్న కుడా చైర్మన్ ఇనుగాల

నిరుపేదలకు మెరుగైన సౌకర్యాలు, పౌష్టికాహారంతో కూడిన భోజనం అందిస్తూ నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని పలువురు వక్తలు అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, సాధారణ గురుకులాలు, వసతి గృహా ల్లో కామన్ మెనూను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సంగెం, చెన్నారావుపేట, నల్లబెల్లి, వర్ధన్నపేట, పర్వతగిరి, దుగ్గొండి, ఖానాపురం మండలాల్లోని హాస్టళ్లలో అధికారులు, ప్రజా ప్రతినిధులు తనిఖీ చేశారు. వంట గది, బాత్‌రూములు, పిల్లల కోసం వండిన వంటలను పరిశీలించి, విద్యార్థులు, అధికారులతో కలిసి భోజనం చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ విద్యార్థులకు వడ్డించే సరుకులు, ఆహార పదార్థాల్లో నాణ్యత లోపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమాల్లో కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్‌రెడ్డి, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

- సాక్షి, నెట్‌వర్క్



చెన్నారావుపేట : మెనూ ప్రారంభిస్తున్న స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ



నల్లబెల్లి: ఆశ్రమ పాఠశాలలో మాట్లాడుతున్న సీపీఓ గోవిందరాజన్



వర్ధన్నపేట : హాస్టల్ విద్యార్థినులతో అధికారులు



పర్వతగిరి : మెనూను ఆవిష్కరిస్తున్న డీఆర్‌ఓ విజయలక్ష్మి



దుగ్గొండి: గిర్నిబావిలో మెనూను ప్రారంభిస్తున్న జిల్లా ఉద్యానశాఖ అధికారి సంగీతలక్ష్మి



ఖానాపురం : సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌డీఓ కౌసల్యా దేవి

పరిజ్ఞానం సాధించేలా క్విజ్ పోటీలు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

నర్సంపేట: ఆధునిక పరిజ్ఞానంపై పట్టు సాధించేలా క్విజ్ పోటీలు నిర్వహించాలని బాలాజీ విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి అన్నా రు. పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్, అక్షర ద స్కూల్‌లో శనివారం క్విజ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రీన్ వారియర్స్, రెడ్ రైడర్స్, ఎల్లో ఛాలెంజర్స్, బ్లూ చార్జర్స్ అనే నా లుగు జట్లుగా విభజించి పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు సామాజిక అంశాలు, ఆధునిక పరిజ్ఞానంపై క్రీడా, తరగతి పాఠ్యాంశాలపై క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాళ్లు ఆర్.జ్యోతి, జి.భవాని, తదితరులు పాల్గొన్నారు.